


"వీడు శివకామయ్య. నా బాల్య మిత్రుడు. కాలేజీలో సహాధ్యాయి. అంతేగాదు. ఈ సినిమారంగానికి నే రావటానికి కారణం పరోక్షంగా వీడే"

నా పరిచయానికి శివకామయ్య బక్క పలుచటి దేహం, మాసిన తెల్లటి గుడ్డల్లో మరీ కుచించుకుపోయింది. పైగా గదిలో వివిధ భంగిమల్లో తారతారలు, వుండటంకూడ కొంత వరకు శివకామయ్య ఇబ్బందిగా భావించివుండవచ్చు.

హీరోయిన్ రాధ, అప్పటికే ముందు ఎక్కువ కొట్టేసింది. పమిట వుందోలేదో తెలియని స్థితిలో వుంది. ఆమె చటుక్కునలేచి, శివకామయ్య చెయ్యిపుచ్చుకుని, తన ప్రక్కకు లాక్కుని. మొహంలోకి మొహంపెట్టి "వీలు-ఫాదర్ రోల్స్‌కి బాగుంటాలు" అని, హీరో రాజా వైపు చూసింది.

రాజా కళ్ళతోనవ్వి "రావుగారు తల్చుకుంటే, మేష్టారు హీరోగా, మరో పిక్చరు లాగించెయ్యగలరు, సూపర్ హిట్ చెయ్యగలరు కూడ" అన్నాడు.

రాజా అన్నది ఒకవిధంగా నిజం. మరో విధంగా నన్ను ఉబ్బెయ్యటం. రాజా నిజజీవితంలో గూడ నటించగల నటుడు.

"అప్పో. మా శివకామయ్యకు సినిమా యావలేదు. వుంటే ఏనాడో సూపర్‌స్టార్ అయ్యేవాడు" అన్నాను. ఇది నిజం.

కెమెరామన్ వేలు, సంగీతదర్శకుడు పాటి ఆగదిలో మూగప్రేక్షకులు. ఎవరేమంటే దానికి వంత, తాళం. ముక్తాయింపు ఇస్తారు.

చర్చ, సెతియ్యబోయ్యే తదుపరి చిత్రం,దాని సాంకేతిక నిపుణులమీదకు మళ్ళింది,

"నే రెడీ. మీరెప్పుడడిగినా కాల్‌షీట్లు ఇవ్వగలను" రాజా హామీఇచ్చాడు.

"అబద్ధం సార్. వాలు బొంకుతున్నాలు. రెండేళ్ళదాకా కాల్‌షీట్లులేవని.... మావాళ్ళుఅడిగితే చెప్పలేదూ" రాధ దబాయించింది.

రాజా నవ్వి. "నిజం. కానీ రావుగారు మామూలు ప్రొడ్యూసరుగాదు. రజతోత్సవాల నిర్మాత. వారి పిక్చర్‌లో వేషంవెయ్యటం మహాభాగ్యం"

"కరెక్ట్" సంగీత దర్శకుడు వంతపాడాడు కెమెరామన్ తలూపాడు.

రాధ నిలబడింది సీరియస్‌గా! "రావ్‌గారూ! మీతో మాట్లాడాలి ఏకాంతంగా! నారూంకి రండి!" అని వెళ్ళిపోయింది.

గదిలో వాతావరణం క్షణం సద్దుమణిగింది. శివకామయ్య ఇబ్బందిగా కుర్చీలో తలొంచుకు కూర్చున్నాడు.

"ఏమిటి సంగతులు"

"మాట్లాడాలి"

"అర్థంటా!"

"నీవు వెళ్ళేముందర ఎప్పుడైనా!"

మా సంభాషణతో, రాజా లేచాడు వెల్తానన్నట్లు. ఆయనతోపాటు మిగతావాళ్ళూ లేచారు. అది వినయం.

"మనం థియేటరుకు వెళ్ళాదూ. రెండో ఆట మొదట్లోనే వెల్దాం"

"అలాగే! నేరూంకివెళ్ళి డ్రస్ మార్చుకు వస్తా" రాజా వెళ్ళబోయ్యేవాడల్లా ఆగి, "రాధను తీసుకెళ్దామా" అనడిగాడు,

"ఆమె రాకపోతే జనం పూరుకోరేమో!"

"అవును సార్. ఆమె వుండాలి" కెమెరామన్ అన్నాడు.

రాజా వెళ్ళాడు. అతనితోపాటు మిగతావాళ్ళూ వెళ్ళారు. గదిలో నేనూ శివకామయ్య మిగిలాం.

"ఇప్పుడు చెప్పు. ఎప్పుడొచ్చావ్! ఏమిటి విశేషాలు!" నాభారీకాయాన్ని సోఫాలో జార్చి అడిగాను.

"ప్రొద్దున్నే వచ్చాను"

"మరి ఇంతవరకూ ఏంచేస్తున్నావ్!"

శివకామయ్య తలొంచుకున్నాడు.

"ఇవ్వాళ నీ పిక్చరు రజతోత్సవం అని. నువ్వు మిగతా నటీనటులు ఈ పూరొస్తారని పేపర్లో చూసివచ్చా! కానీ జనం, పోలీసులు, రాలేకపొయ్యా నీదాకా. అందుకే ఈ హోటల్ దగ్గర కాపుకాశా నీకోసం."

నాకు చాలా విచారమేసింది శివకామయ్య స్థితికి.

"భోజనంచేశావా!" శివకామయ్య సమాధానంకోసం ఆగకుండా బాయ్‌ని పిల్చి మీల్స్‌కి ఆర్డరిచ్చా. ఎందుకంటే నన్ను కలవాలన్న తాపత్రయంలో అన్నం నీళ్ళు మర్చిపొయ్యుంటాడు.

"మరి నీకో!" శివకామయ్య అడిగాడు.

"చూడు శివా! నా శరీరం చూశావుగా! అంతా డొల్ల. బి.పి. సుగరూ. ఏం తినగూడదు త్రాగగూడదూ అంతే. రేలంగిగారన్నట్లు ఈ సినీఫీల్డులో చేరేప్పుడు గుప్పెడు మరమరాలకోసం మొహం వాచిపోతె. ఇప్పుడు కోట్లు సంపాయించాక గుప్పెడు మరమరాలు కూడ తిని అరగించుకోలేని స్థితి నాదీ అంతె డబ్బు

అప్పుడు శివకామయ్య సలహా ఇచ్చాడు "మద్రాసు వెళ్ళు. నీకు రూపం వుంది. వున్న నాటకానుభవం చాలు. పెళ్ళాం పిల్లలు లేరు కదా! తినో తినకో ఆ పాండీబజార్లో బ్రతుకు తెల్లివా ఘనుడివే తేలవా ఆ మహా సినీ జగంలో నువ్వు ఒకడివి అవుతావు

బంగారం. పగవాడి పేరూ. ప్రతిష్ఠ దోచుకుని కడుపునింపుకోవాల్సి...!"

థియేటరుకు వెళ్ళే టైం అయింది అందరూ సిద్ధం అని కబురొచ్చింది.

"శివా! అన్నం తిని ఇక్కడే నిద్రపో! నేను అలా వెళ్ళొస్తా. రేపు నింపాదిగా మాట్లాడుకుందాం" అని చెప్పి వెళ్ళా.

* * *

నే బి. ఏ ఫస్ట్ ఇయర్‌లో చేరేటప్పటికి శివకామయ్య రెండో సంవత్సరంలో వున్నాడు. ఆరోజుల్లో మా కాలేజీ మొత్తానికి, అటు అధ్యాపకులు, ఇటు విద్యార్థుల్లో గూడ. పంచ, లాల్చీతో కాలేజీకొచ్చేది శివకామయ్య ఒక్కడే అవటంతో అతనొక విచిత్రవ్యక్తిగా గుర్తింపు పొందాడు. అంతేగాదు. ఒంటరిగా కాలేజీ విద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగా పోటీ చేశాడు.

మా కాలేజీ, ఆ రోజుల్లో, అంటే మువ్వ య్యేళ్ళ క్రితం, డబ్బు వెదజల్లినవాళ్ళు, మంది మార్బలంతో తిరిగి ప్రచారం చేసుకున్నవాళ్ళే నెగ్గటం ఆనవాయితీ.


శివకామయ్య ఇవేవీ చెయ్యలేదు. ఎవరినీ ఓటడగలేదుగూడ. చాలామంది అతన్నో పెర్రి వాడుగా గూడ పరిగణించారు. రేపు ఎన్నికల నగా, క్రితంరోజు. ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థు లంతా. ఒకే వేదికమీద మాట్లాడే ఆనవాయితీ. ఆనాడు వుండేది. అదిగో, ఆ సభలో శివ కామయ్య ప్రత్యర్థుల మీద విజయం సాధిం చాడు.

మూడువేల మంది విద్యార్థినీ విద్యార్థులు. శివకామయ్య వాగ్ధాటికి దిమ్మెరపోయ్యారు. శ్లోకాలు, పద్యాలు, సామెతలు, అతని మంచి ఆకువుగా. గంగాపతరంగల్లావచ్చి, విద్యార్థుల మనస్సులను మార్చేశాయి. ఆఖరికి అధ్యాప కుల కూడ. అతని మాటలకు. భావానికి వందే నానికి తలలూపారు. అలాగే బజాల్లో వెళ్ళే జనంగూడ వచ్చి అట్లాగే నిలబడిపోయ్యారు.

శివకామయ్య, డబ్బునీ, మంది మార్బ లాన్నీ. పలుకుబడినీ, కులాలనూ, ఓడిం చేశాడు. అదిగో అప్పుడే, శివకామయ్య నాకు మిత్రుడు. ఓరకంగా గురువుఅయ్యాడు.

శివకామయ్యే నన్ను ప్రోత్సహించి, నాట కాల్లో వేషాలేయించాడు. అతను రచయిత, నటుడు, దర్శకుడు ఆనాడు నేవేసిన వేషాలు నిమిషం, అరనిమిషపు పాటివే అయినా, నాట కాల గుల నాకు పట్టుకుంది. దాంతో బి. ఏ. తవరకల్యాణం అయింది.

శివకామయ్య, బిఇడిలో చేరి ఉపాధ్యాయుడై నాడు. నేను ఆ తర్వాత బి. ఏ పరీక్ష అంచెల



వారీగా ప్యాసయినాను. ఆ పరీక్షలు వ్రాయటా నికి వచ్చినప్పుడు శివకామయ్యను కలిసేవాడిని. అప్పుడే ఆయన "రావూ! చదివాక ఏంచెయ్యా లనుకుంటున్నావ్?" అని అడిగేవారు.

"ఏముంది సార్. వ్యవసాయం!"

"వ్యవసాయం చేసేందుకు బి. ఏ దాకా చదవటం దేనికి. ఈ చదువు పూర్తయ్యేసరికి, నీవు వ్యవసాయానికీ పనికిరావు. ఉద్యోగాలు రావు."

"మరేం చెయ్యమంటారు?"

శివకామయ్యనవ్వి. "రావూ! గమ్యం లేని ప్రయాణమంటే యిదే మన గ్రామాల్లో యువకులు ఇలాగే జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు బస్తీ జీవితానికి అలవాటుపడి, పల్లెల్లో వున్న ఆ సిరి అమ్ముకుంటున్నారు. పోనీ పూర్తిగా బస్తీలకొచ్చి, ఇక్కడా. ఈ నాగరికతకు అలవాటుపడపోయి ఈ జీవనస్రవంతి లోనూ ఇమడలేపోతున్నారు. ఇది మన సమాజానికి, దేశానికీ చాలా నష్టం" అనేవారు.

కర్తవ్యం ఏమిటి?

ఇలా ఎన్నోసార్లు చర్చలు, కాలక్షేపాలు అయ్యాక, నే వ్యాపారం చెయ్యాలనీ. పల్లెల్లో భూముల మీద శ్రమ ఎక్కువ ఫలితం తక్కువ అనీ నిర్ణయించుకుని, భూమి. గొడ్డు గోదా అమ్మేశాను. ఆ డబ్బుతో, శివకామయ్య దగ్గరకెళ్ళి సలహా అడిగాను.

బొగ్గుల వ్యాపారం, పాడి గేదెలు, పాల వ్యాపారం, కిరాణా వ్యాపారం, సిమెంటు డీలరుషిప్పు, కూల్‌డ్రింక్స్ షాపు ఇలా ఎన్నో ఆలోచించి, ఎందులో దిగుదామన్నా. పోటీ, నికరాదాయం కనబడకపోవటంతో గొంగళిలా అయింది బ్రతుకు. దీనికి తోడు, ఉన్న డబ్బులో చాలాభాగం, పదికి ముప్ఫయి వేలు వస్తాయన్న ఆశతో దొంగనోట్ల మార్పిడిలో, పోగొట్టుకుని, వెనుక ముయ్యి ముందు గొయ్యిలా అయింది నా స్థితి. చేతిలోవున్నది పదివేలు అన్నది తల్లి మా అమ్మను, మా పిన్నమ్మ ఇంటికి పంపి, నేను దేశం మీదకు పోవాలని నా నిశ్చయం.

అప్పుడు, శివకామయ్య సలహా ఇచ్చారు. "మద్రాసెళ్ళు. నీకు రూపం వుంది. వున్న నాటకానుభవం చాలు. పెళ్లాం పిల్లలు లేరు కదా! తినో తినకో ఆ పాండీబజార్లో బ్రతుకు. తేల్తివా ఘనుడివే. తేలవా ఆ మహా సినీ జగంలో నువ్వూ ఒకడివి అవుతావు"

మద్రాసెళ్ళాను.

మద్రాసెళ్ళాక, ఆ మహాసినీ జనారణ్యంలో ఈదులాడుతుండగా ఓరోజు శివకామయ్యకారు లోంచి పిలిచాడు.

"ఓ సినిమా ప్రొడ్యూసరు కథ మాటలు వ్రాయిసానని పట్టుకొచ్చాడు. రోజూ కథ మీద కూర్చుంటున్నాం" అని చెప్పాడు. చెప్పి "సీ సంగతి వాకబు చేస్తున్నా. కాని ఎవ్వరూ చెప్ప లేదు" అన్నాడు.

ఆయన కారులో, ఆయన హోటలుగదిలో ఆయనతోపాటు పదిరోజులు గడిపాను. ఆయనకు తీరిక దొరికినప్పుడు నా రెండేళ్ళ చరిత్ర చెప్పాను.

రెండు సినిమాల్లో. ఎక్‌స్ట్రా వేషాలు. మూడుసినిమాల్లో గొంతుకివ్వడం, అడపా దడపా. సినిమా కంపెనీలకు మేనేజరుగా రూపం దాల్చడం.

శివకామయ్య సినిమా కథ పూర్తయితే. ఆయనద్వారా. నాకేదన్నా వేషమో. పిడో దొరుకుతుందని ఆశ. ఆయనున్నన్నాళ్ళూ, తిండి తప్ప మరేం దొరకలేదు.

ఎందుకంటే, కథమీద కూర్చుని, కూర్చుని శివకామయ్యకు వినుగు కోపం వచ్చాయి. గంటల తరబడి చర్చలు, కాఫీలు త్రాగడం, కార్లల్లో ఊటీ. మహాబలిపురం. తిరగడం. అరవ హిందీ కన్నడ సినిమాలు చూడటం, ప్రివ్యూలు, మళ్ళీ చర్చలు, ఇలా ఊకదంచి ఎటు కథని, రకరకాలుగా నావ్చి. పీకి పాకాన బడేసి, ఆరబెట్టి, మళ్ళీ దంచి, వడబోసి. తూర్పారబట్టి.... ఇలా....

"దీనెమ్మ సినిమా కథ. ఈ కుక్కబ్రతుకు నాకొద్దోయి. వాళ్ళు డబ్బిస్తారు బాగానే వుంది గాని, ఎన్నాళ్ళు. ఇలాంటి కథలు రోజుకో కట్ట వ్రాయొచ్చు. దానికింత శ్రమ. ఖర్చుఅనవసరం. అయినా ఈ వాతావరణం, మనుషుల తీరు నాకు నచ్చలేదోయి. కనుక ఈ సినిమా రచయిత జీవితానికి మంగళహారతిపాడేస్తున్నా" శివకామయ్య గారు నిర్ణయం ప్రకటించేసి, మద్రాసుకు నమస్కారం బెట్టేసారు.

నే వీధినబడ్డా.



శిక్ష

జైల్లో ఖైదీలనుద్దేశించి మంత్రిగారు ఇలా అన్నారు.


"మీ అందరికి వినోదంకోసం ఇక్కడ టెలివిజన్ ఏర్పాటుచెయ్యాలనుకున్నాం"

"మేం చేసిన నేరాలకు ఇక్కడ శిక్షలు అనుభవిస్తున్నాం. ఇంకా ఎందుకు మమ్మల్ని బాధపెడతారు?" అన్నాడో ఖైదీ.

—వి. కృష్ణవేణి (చిత్తూరు)

అందుకు.

—ఏవిఎమ్





## శనివారం

"నేను కూడా శనివారం రాత్రి అన్నం తినడం మానేశానోయ్ ..." అన్నాడు ప్రసాదు.

"అహా....అలాగా.....మంచిది. లైట్‌గా టిఫిన్ తీసుకుంటున్నావా?" అడిగాడు ముగళి.

"లేదు; చికెన్ పలావు తింటున్నాను" అన్నాడు ప్రసాదు.

—పి. రామచంద్రరావు (రాజమండ్రి)

మళ్ళీ కథ మొదలు.

ప్రొడక్షన్ మేనేజరు, పెద్ద హీరోలకు పి.ఏ డాక్టర్లు, పోలీసు ఇన్స్‌పెక్టరు వేషాలు, డబ్బింగు ఆర్టిస్టు, ఎక్స్‌ట్రా సప్లయర్ అయ్యాక, ఓ డబ్బున్న విధవరాలు భర్తగా అవతారం మార్చాక నిర్మాత అయ్యాను.

ఇదంతా అయ్యాక ఓసారి శివకామయ్య తిరుపతిలో కలిశారు పెళ్ళాం పిల్లలతో.

నా విషయం చెప్పాక, వారి విషయంఅడిగా,

"నాదేముందోయి. చేసేది ఉపాధ్యాయ వృత్తికదా. పిల్లలు స్థిరాస్తి. ఉద్యోగం చరాస్తి. నలుగురు మొగవాళ్ళు, ఇదరు ఆడపిల్లలు"

ఆ తర్వాత ఓసారి నా సినిమా పనిమీద మద్రాసు పిలిపిస్తే వచ్చారు.

నేను స్వంతంగా చిత్రనిర్మాణం మొదలెట్టి, శివకామయ్యను కథ రాయమన్నా. ఓ రాత్రి వ్రాసేసి ఇచ్చారు. నాకు చాలానచ్చింది. మా డైరెక్టరు ఓ వారం రోజులు కథను కీలు కీలు విరిచి, మార్చి, మసాలాదట్టించి ఇచ్చాడు. శివకామయ్యగారు చదివి,

"గావూ, మీ డైరెక్టరు పాపం చాలా కష్టపడాడోయి. నే వ్రాసిందాంట్లో, నా పేరు తప్ప అన్నీ మార్చేశాడు, నా పేరు తీసేసి ఆయన పేరే వేసుకుని, కథ దర్శకత్వం అని వేసుకోమను" అన్నారు.

"మాటలు వ్రాయండి"

"ఈ కథకు మాటలు కూడ నే వ్రాయటం, ఆయన తీసెయ్యటం దేనికి. అన్నీ ఆ దర్శకుడికే చెప్పచెప్పు"

శివకామయ్య వెళ్ళిపొయ్యారు బాగ్గీలు మాత్రమే పుచ్చుకుని. డబ్బు ససేమిరా తీసుకోలా నేను, ఆ డైరెక్టరు వుంటేగానీ నటీనటులు, పంపిణీ సంస్థ ముందుకు రావని, శివకామయ్యను వదులుకున్నా. మళీ ఈనాటికి వెదుక్కుంటూ శివకామయ్య రావటం, నన్ను.

* * *

శివకామయ్యతో వాళ్ళ వూరువెళ్ళా. ఎందుకంటే, నాకు మార్పు కావాలనిపించింది.

కారులో ఆయనుండే పల్లెకు మిట్టమధ్యాహ్నానికి చేరాం. ఎండ. దుమ్ము. గతుకుల రోడ్డు. ప్రయాణంలో నా అగచాట్లు ఎలా వున్నా, శివకామయ్య మాత్రం. "మీరు రాగూడని చోటుకొస్తున్నారు" అన్నట్లు మొహం పెట్టడం నాకు బాధేసింది.

గతముప్పయ్యేళ్ళుగా సినిమాల్లోతప్ప, నిజమైన పల్లె జీవితాన్ని చూడని నాకు ప్రయాణం కష్టంగానేవున్నా, కొండలు, వాగులు తుప్పలు, పొలాలు, అమాయకంగా కారుకేసి చూసే జనం. తీరుబడిగా చెట్లక్రింద కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ చుట్టలు కాల్చుకునే రైతులు, మట్టి మిద్దెలు. దారికడ్డం వచ్చే మేకలు, గేదెలు జొన్నచేలు, తాడిచెట్లు, పొగాకు తోటలు, పక్షులు, కొంగలు నిశ్శబ్దంగా వుండే ప్రకృతి చాలా హాయిగా, వింతగా, ప్రశాంతంగా తోచాయి.

శివకామయ్య ఉండే పెంకుటింటి ముందు, విశాలమైన చోటు. బంతిమొక్కలు గన్నేరు చెట్లు, వాటి ప్రక్కనే బావి. ఆ ప్రక్కనే గేదెల కొట్టం చాలా నచ్చాయి.

ఫోంబెడ్‌మీద, ఎయిర్ కండిషన్ గదుల్లో వుండేనాకు, ఆరుబయటన వారు మంచం మీద పడుకోవడం, క్రొత్త అనుభవమేగాక,వింతగా కూడ వుంది.

ఆ సాయంత్రం బావిదగ్గర తలస్నానంచేసి, కంచు గ్లాసుతో ఇచ్చిన కాఫీత్రాగేసరికి ప్రాణం లేచివచ్చింది.

సిల్కుపంచె లుంగీగాకట్టుకుని, పైనసిల్కు ఉత్తరీయం కప్పుకుని, ఊరిబయట పొలాల్లో వెన్నెల్లో కూర్చున్నాను.

చల్లటిగాలి,... వెన్నెల.

"శివకామయ్యా ఎంత డబ్బున్నా ఈసుఖం హాయి రాదోయి" అన్నాను మనస్ఫూర్తిగా.

"నేను, ఈజీవితంతో విసుగెత్తిపొయ్యారావూ" అన్నాడు శివకామయ్య.

"నిజంగా"


"అవును"

"వివరంగా చెప్పు"

"మొగపిల్లలు రెక్కలొచ్చి వెళ్ళిపోయారు ఆడపిల్లలు అత్తవారింటికి వెళ్ళారు. ఇక నేనూ మా ఆవిడ మిగిలింది. నాకొచ్చే పెన్షన్‌తో బ్రతకడం పెద్దకష్టమేమీకాదు."

మార్పు....

—ఏవిఎమ్



"మరి నీకేంకావాలి ?"

"ఏంకావాలో నాకూ తెలియడంలేదు. తినడం, నిద్రపోవడం ఇంతే ఆమె కెదురుగా నేను నాకెదురుగా ఆవిడ. బ్రతుకు తమాషాగా గానుగెద్దు తంతుగాఅయింది. ఎప్పుడో పిల్లలు రావడం నాలుగురోజులుండటం. ఆ నాలుగు రోజులు సందడి. ఆతర్వాత స్తబ్దత. మాట్లాడుకోవడానికి సంగతులేవుంటాయి మాకు. పోనీ పిల్లలదగ్గర కెడదామా అంటే మేం బరువుతప్ప ఉపయోగంలేదు. ఒకవేళ వాళ్ళు వుంచుకున్నా మా ఆవిడ వంటకు, నేను పిల్లల్నాడించటానికీ బజారునుంచి సరుకులు తేవటానికీ ఉపయోగపడతాం అంతే."

"అంతకంటే కావల్సిందేముంది ?"

"అంతేనా రావూ ! నీసంగతిచూడు. నీ పేరు ఊరుఊరునా తెలుసు. మంత్రి దగ్గర్నుంచి మామూలువాడిదాకా నీవంటే గౌరవం భక్తి ఎంత నటుడు నీ అభిమానంకోసం అర్రులుచాచడం. నీనోటినుంచి మాటొస్తే పత్రికలు ప్రకటిస్తాయి. వేలాదిమంది చదువుతారు. నీవంటే ఈర్ష్యతో అనటంలా."

"బాధలు నాకున్నాయి రావూ !"

"వుండొచ్చు. నీబ్రతుకులో సందడివుంది వేగంవుంది. చలనంవుంది జీవంవుంది. నా బ్రతుకులో స్తబ్దత. విశ్రాంతి ఎక్కువైనాయి. వీటిమధ్య ఆర్థికఇబ్బందులు. దైన్యంగా ఏపని చేసేందుకూ వీల్లేని పరిస్థితులు. వీటినుంచి నాకు 'మార్పు' కావాలి రావూ."

నేనేం సమాధానం చెప్పేది ?

సినిమా పరిశ్రమలోంచి రాలేక, వస్తే గాలి బుడగలాంటి బ్రతుకు బట్టబయలు అవుతుందనీ, ద్వేషం, పోటీ, పొగడ్తలు, నమ్మకద్రోహం, మనిషి వెనకాల కనపడని గోతులు, ఇన్‌కంటాక్స్ దాడులు, గుప్త చందాలు, విశృంఖల శృంగారం, స్టూడియోల్లో బయట నటన...నా బ్రతుకంతా ఓ బురదగుంట, పైన కనబడే 'కమలం' చూసి మోసపోకు అని చెబితే శివకామయ్య నమ్ముతాడా ?

ఆరాత్రి కందిపచ్చడి, గడ్డపెరుగూ పదేళ్ళ తర్వాత తిన్ననాకు బి.పి షుగరూ గుర్తురాలేదు. హోదా. పరపతీ, డబ్బు. గ్లామరు ఏవీగుర్తురాలేదు. కన్నీళ్ళొచ్చాయి.

"ఎందుకు రావూ ఏడుస్తున్నావు ?" శివకామయ్యగారు ఆత్రంగా అడిగారు. వారి అర్ధాంగీ నాసమాధానంకోసం వేచివుంది.

"మాష్టారు ముప్పై ఏళ్ళల్లో నేనేం పోగొట్టుకున్నానో గుర్తొచ్చి కళ్ళవెంబట నీళ్ళొచ్చాయి."

"అంటే ?"

"ముప్పైఏళ్ళుగా తపన, యావ, పరిగెత్తడం, పైసు, టెన్షను, గాభరా, భయం....

మరువక —ఎ. వి. ఎమ్









వ్యాపారం

"ప్రస్తుతం మీరేం చేస్తున్నారండి ?" అడిగాడు అమర్, ఆనందాన్ని.

"నేనా... ఫర్నిచర్ అమ్ముతున్నాను."

"అయితే మీ వ్యాపారం బాగా సాగుతోందన్నమాట" అన్నాడు అమర్.

"అబ్బే.... అప్పులయి నా సొంత ఫర్నిచర్ అమ్ముకుంటున్నాను" చెప్పాడు ఆనందం.

పి. బి. సుందర్‌రెడ్డి (ఫిరంగిపురం)

బి.పి. షుగరు తెచ్చాయి. ఈ సుడిగుండంలోంచి బయటపడి ఇట్లాంటి తిండి ఎప్పుడు తింటానా అని గుర్తొచ్చి ఏడుపొచ్చిందండీ"

"అంటే ఈ కందిపచ్చడీ, పెరుగూ....?"

"అవును సార్. పది జానపదాలమధ్య ఓ సోషల్ వస్తే ఆమార్పుకి జనం మెచ్చుకుంటారు. ఓ వంద సోషల్ సినిమాల మధ్య ఓ పౌరాణికం విడుదలైతే లక్షలు కురుస్తాయి! ఇది మాసినిమా నీతి, న్యాయం."

"ఇంతకీ ఈ ఉపోద్ఘాతం దేనికి ? నన్ను ఈచోటే బ్రతకమని చెబుతున్నావా ?"

"లేదు మాస్టారు. రాండి మద్రాసు. మీకు 'మార్పు' కావాలి. అప్పుడుగాని మీరీనాడు గడిపే ఈ ప్రశాంతజీవితం ఎంత విలువైందో తెలియదు" లేచాను. అయినా నాకింకా తృప్తిగా లేదు. చెప్పాల్సింది సరిగ్గా చెప్పానో లేదోనని అనుమానం. విజయవంతమైన చిత్ర నిర్మాతగా నాఅనుభవం నేర్పిన పాఠం అది.

"మాస్టారూ ! ఇన్ని యుగాలుగా మనిషిలో మార్పులేనిది ఒక్కటే. అదేమిటంటే ఎదుటివాడు సుఖపడుతున్నాడని భ్రమపడటం. అలాంటి భ్రమే మీకుంటే తెల్లారుఝామున బయలుదేరండి మద్రాసు వెడదాం."

ఆరాత్రి నేను చాలా సుఖంగా నిద్రపోయా శివకామయ్య సంగతి తెల్లారితేగానీ తెలియదు తెల్లారగూడదని నా ఆశ. *